# ప్రేమే జీవన దారి

రచన:
శ్రీ స్వప్నశ్రీ స్వరాజ్ కుమార్

ఆత్యవసరమైన బాధ్యతలతో జీవనోపాధికై తిరిగి తిరిగి నిష్ఫలుడైనట్లుగా అతని శరీరం, జ్ఞానేంద్రియాలు ద్యోతక మౌతున్నాయి. ఎచ్చటి బిడ్డో— ఉద్యోగ విషయమై ఎన్నెన్ని ఆఫీసులు చుట్టాడో పాపం ఆ చేతిలో నలిగిపోయిన సర్టిఫికేట్స్, నీరు కారిపోతున్న నేరోదుస్తులు— చదువుకున్నవాడులా వినయంగా కన్పడుతున్నా ముఖ వర్చస్సు— చేతుల్తో ముఖాన్ని కప్పుకొని పిట్టగోడకు అశక్తుడై ఆనుకున్నాడా యువకుడు.

"ఎవరైనా కొట్టి డబ్బు లాక్కుని పోయారేమో" అని కొందరు "బట్టలంటే ఇస్త్రీవి వేసుకున్నాడు గాని పైసా ఉండే సుఖంగాదులేరా యిది" అంటూన్న మోతుబరులు.

"ఎవడి బిడ్డో? పాపం ఇది రాతలే— ఉద్యోగం దొరక్క పేనాలు వగ్గేత్తున్నారనే బలవంతాన ఇంతీడు పిల్లలే వ్రాసే" అని చింతిస్తున్న పిల్లలు గల పల్లెటూ ఆసాములు. పలువురు పలువిధాలుగా పలుమాట లంటున్నారు దారినపోతూ— ఆ యువకున్ని చూచి. క్రమక్రమంగా రోడ్ల ప్రక్కనున్న భిక్షగాళ్ళు వికలాంగుల అరుపులు క్షీణించసాగాయి. నగర విద్యుద్దీకరణ మొనర్చబడింది. మార్కెట్ లో షాపులు అంత్యంత సుందరమైన 'వైలెట్ కలర్ వేపర్ లాంప్స్, హై ప్రెషర్ మెర్క్యురీ బ్లూ వేపర్ లాంప్స్' డికరేటివ్ లాంప్ సెట్స్‌తో వాటి వాటి రమణీయతను తీర్చిదిద్దుకుంటున్నాయి.

ఎవరో సమవయస్కుడైన వ్యక్తి అతన్ని చేరితట్టాడు. "నాజోలి కెందుకన్నట్లు నమస్కారంపెట్టి, దయచేయండి' అని చేసైగ చేశాడా నీరసంగాయున్న యువకుడు,

"రావోయ్ అంటూ నిలబెట్టాడా వ్యక్తి" బహుశా అతని ఆత్మబంధువో ప్రాణమిత్రుడో అయ్యుండొచ్చు.

"నేనూ చదువుకున్న వాణ్ణండోయ్ కాస్త మర్యాదగా మాట్లాడండి" అన్నాడు హీనస్వరంతో పాలిపోయిన యువకుడు. ఆ యువకుని ముఖాన్ని మల్లెపూవులా తెల్లగున్న 'కర్చీప్' తో తుడిచాడా వ్యక్తి తన అపార ప్రేమకు నిదర్శనగా.

"రారా! కాళ్ళు కదపరా బాబూ" సమన్వయించాడా వ్యక్తి.

"నాలాంటి వాణ్ణి చూస్తే అలానే పిలుస్తారు మీబోటి వాళ్ళంతా— ఔను మరి. అనవా! రోడ్లపై బొమ్మలేసుకున్న భిక్షగాడికంటే దిగజారిపోయాను. ఎంత డబ్బు వస్తుందో ఏమో! ఒక కిరసనాయిల్ లాంతరు పెట్టుకుని మరీ వుంటాడు (రాత్రంతా)— అంతకన్నా హీనమయింది నా బ్రతుకు" అంటూ కుమిలిపోసాగాడు సొమ్మసిల్లిన యువకుడు.

యీ పరిస్థితిలో ఏం చేయాలో తోచక, సంజాయిషీ చెప్పుకోలేక సతమతమవుతూ అతని చేతులు భుజాల కానించుకుని నడుం పట్టుకుని హోటల్ లోనికి తీసుకెళ్ళాడా వ్యక్తి. నీళ్ళు అతని ముఖాన చల్లి కాఫీ ఆర్డరిచ్చాడా ఆదర్శమూర్తి. స్పృహ తప్పిన నిరుద్యోగి తెప్పరిల్లి— "ఎంత పుణ్యాత్ములండి! యీ నగరంలో నన్నింతగా ఆదరిస్తున్నారు మీ మేలు ఎలా"

"ఇక చాల్లెవోయ్! ఆ తాగినోడు డైలాగ్స్— ఆ...అండీ...గిండీలూనూ... టేక్ కాఫీ ఫస్టు" వాక్యసంపూర్తిలోనే అందుకున్నాడా కారుణ్యమూర్తి.

కాఫీ 'సిప్' చేసిన తర్వాత ప్రస్తుత వాతావరణంలో కొచ్చాడా యవ్వన వయస్కుడు. "ఇప్పుడు చూడ్రా నన్ను... చూచి కొంచెం ఆలోచించరా... ఆలోచించి నాలుగేళ్ళు వెనుకకు వెళ్ళరా" అని ఉపోద్ఘాత మిచ్చాడా వ్యక్తి.

'వాల్తేరు యూనివర్సిటిలో చూచినట్టు గుర్తుండి' అన్నాడు కృతజ్ఞతాపూర్వకంగా.

జ్ఞానకుమార్! బి. ఇ. అయిపోయిందికదూ?— మీ కవక యింకెవరి కవుతుందిలే...అయితే తమరు 'యింజనీరింగ్ గ్రాడ్యుయేట్' అన్నమాట యని వకనాన్న "గ్లాడ్ టు మీట్ యూ రా యింజనీర్" అంటూ షేక్‌హాండ్ తీసుకున్నాడావ్యక్తి.

"ఏం యింజనీరో ఏమిటో? యావదాస్తిని కబళించిన యీ యింజనీరింగ్ డిగ్రీ ఎందుకు? షటుకలు తయారు చేసుకున్నా యీనాడీ గతి కొచ్చేవాణ్ణి కాదు. బ్రతుకే రోతగా కన్పడుతుంది. అదనుకు మీరే రాకపోతే నా గతేం కాను" నిసాకారంగా అన్నాడు జ్ఞానకుమార్.

"జ్ఞానీ! యీ చిన్నదానికే అలా అంటున్నావు నాలా జరిగుంటే ......అంటున్న ఎదుటి వ్యక్తి మాటలు— ఆ పిలుపు పూర్వపరిచయాన్ని స్మరణకు తెస్తూ కాలేజిరోజుల వైపుకు మళ్ళింది జ్ఞానకుమార్ మనస్సు.

* * * *

నేను, (జ్ఞానకుమార్) రత్నకుమార్ బాల్యమిత్రులం.— బి. ఇ. 'ఎలక్ట్రికల్ బ్రాంచ్' లో ఎంతో ఆత్మీయంగాను, చాలా 'క్లోజ్' గాను మెలగుతున్నా నాతో

చెప్పకుండా ఏ పనీ చేయడు. మా ఆప్యాయతను ఆదర్శ మైత్రిని చూచి ఆంధ్రా యూనివర్సిటీ స్టూడెంట్స్ కొందరు కళ్ళు కుట్టుకోసాగారు.

రత్న టేబుల్ టెన్నిస్‌లో మంచి ప్రవీణత గల వాడగుటచే 'ఇంజనీరింగ్ ఫస్టు యియర్' లోనే యూనివర్సిటీ చాంపియన్ అయ్యాడు. 'సిటీ టోర్నమెంట్స్'లో 'మిక్సడ్ డబుల్స్ మ్యాచ్' లలో రోజాలత టీమ్మేట్ అయి విజయాన్ని సాధించి 'గోల్డు మెడల్స్' పొందారు రత్నకుమార్ రోజాలతలు. రోజాలత బి. ఎ. స్టూడెంట్ అగుటవలన ఆంధ్రా యూనివర్సిటీని అంతర్విశ్వవిద్యాలయాల పోటీలలో రతన్ రోజాలు రిప్రజెంట్ చేయటం జరిగింది. 'టేబుల్ టెన్నిస్' 'కెంపిటేషన్'లో పడిమరీ సన్నిహితులై ప్రేమలో పడ్డారు రతన్ రోజాలు ప్రేమ ప్రణయంగా మారి పరిణయము వరకు పరిణమించింది.

ప్రేమ వ్యవహారాన్ని గూర్చి గుమస్తాగా గున్నాథ్ గూడ్స్ గోడౌన్' లో గురుద్వారము వద్ద పనిజేస్తున్న తండ్రి గురుమూర్తితో చెప్పాడు రతన్ (రత్నకుమార్). ఆ విషయమై పూర్తిగా వ్యతిరేకించారు గురుమూర్తిగారు అతన్నే దైవంగా ఆరాధిస్తూ ఎన్నో ఆశలు పెట్టుకున్న రోజాలతను అడియాశపాలు చేయుటకు మనస్సొప్పక రోజాలతతో వేరుగా కాపురం పెట్టుటకు సన్నాహాలు చేయసాగాడు రతన్. వివాహ విషయమై స్థిరనిశ్చయాని కొచ్చాడు రతన్. ఎన్ని ఉత్తరా లొచ్చినా రిప్లయిలేదు మనియార్డర్సు రిసీవింగ్ లేదు, కుటుంబం మీదే విరక్తి కలిగింది రతన్‌కు, వాళ్ళ ధనాన్ని కవర్లకు, పేస్టమనియార్డరుల పాలుచేసి గవర్నమెంటుపరం చేయుట ఇష్టంలేక పూర్తిగా తెగతెంపులు చేసుకుంటూ తండ్రికి ఉత్తరం వ్రాశాడు రతన్.

పూజ్యనీయులైన తండ్రిగారికి కడుపున
పుట్టినవాడు వ్రాయునది_..

ఎక్కువ మేటర్ వ్రాయుటకు నామనస్సేమాత్ర మంగీకరించుటలేదు, నాకు మీరు డబ్బు పంపుట నిష్ప్రయోజనము. రోజాలతను నాకు వివాహం చేస్తేనే మీ ఆదరాభిమానాల్ని చూడగలను. అట్లు కానిచో మీ ఐశ్వర్యం, అంతస్తులు నాకు గడ్డిపూచతో సమానము. మీరు మొండిపట్టుదల గలవారని, ఎలాగూ అంగీకరించరని నాకు అవగాహన మయ్యింది. యూనివర్సిటీకికూడా వెళ్ళుటలేదు_ నాదారి నేను చూసుకుంటాను, ఇదే ఆఖరి ఉత్తరము. మీనుండి ఎటువంటివి ఏవిధంగాను ఆశించను.

ఇట్లు,
యీ క్షణంనుండి 'మీ' అనిపించుకోని
రత్నకుమార్.

'స్త్రీకి కావలసినది పురుషుని అండ. ఎప్పటికైనా ఆ అండ కొఱకే కదా స్త్రీ పుట్టింది మన పవిత్ర భారత దేశంలో. చదువులు చదివిన ఏం ప్రయోజనము. ప్రేమించి మధురిమ అందించిన ప్రియుడు పతికాబోతుంటే _ అంతకన్నా స్త్రీకి కావలసిన దేముంది' అన్న ఉజ్వలమైన ఆనందాను భూతిలో, 'బెంగుళూరులో ఉద్యోగంవచ్చింది' అని వంకపెట్టి వొంటిగా వక్కల వ్యాపారం చేస్తున్న వనజమ్మను వదిలి వచి ంది రోజాలత రతన్ దగ్గఱకు.

రతన్ రోజాల 'రిజిష్టర్డ్ మేరేజ్' మిత్రుల సమక్షమున సింహాద్రిపై అమోఘంగా జరిగింది. రతన్ రోజాలు వేరుగా రూమ్ తీసుకుని ఆదర్శవంతంగా జీవించసాగారు. నెల పంచ పక్షాలు, మిత్రుల బహుమానాలతోను, 'గిఫ్ట్స్' సుఖంగా సాగిపోయాయి. నెల నెలా సంసార సాధన మతికష్టమై ఇంటి అద్దె కట్టుట కూడా అతి భారమైంది రతన్‌కు.

ప్రాణమిత్రుడ నైన నన్నడుగుటకు కూడ మొహమాటపడినా, అవసరాన్ని గుర్తించి, నా ఖర్చులు _ సినిమా వ్యయాలు తగ్గించుకుని 'రూమ్ రెంట్' అవి పోచేసి కొంచెం కొంచెంగా వాడిని ఆదుకోసాగాను. రతన్ ఏమనుకున్నాడో ఏమో?_మరుసటి నెలకు ముఖం చూపించకుండా భార్యా సమేతుడై దూరంగా పోయాడు. నాలుగైదుసార్లు వాడి కోఱకై తిరిగి తిరిగి నిరుత్సాహంతో హాస్టల్ కొచ్చాను. అప్పటినుండి రతన్ కనపడలేదు.

*   *   *   *

ఆలోచనలనుండి తేరుకుని, రతన్! ఎలాగున్నావ్! అంటూ ఆనంద భాష్పాలు రాల్చి ఆలింగనం కావించాడు జ్ఞానకుమార్. కొంచెం ఆగి మిత్రుడైన రత్నకుమార్‌ను కదుపుతూ, 'అంతా కులాసా! నీ మిసెస్ ఎలాగుంది? ఎంత మంది పిల్లలు కష్టా లింకా అలాగే వున్నాయా?' ఆందోళన నాస్పదంగా ప్రశ్నలవర్షం కురిపిస్తున్నాడు జ్ఞానకుమార్.

'జానీ! జీవితంలో అనుకోలేదురా' లేనిన్ని విధంగా చూస్తానని ఆరెకరాల మాగాణి గల రైతుబిడ్డవి_దొర లాంటి బంగళా_మిత్రుల నాదరించిన స్వార్థరహితుడవు, నీపాటు మాని నా యోగక్షేమా లడుగుతున్న ఏకైక మిత్ర శ్రేష్ఠుడవు_ఆదర్శమూర్తివి' పొగడ్త లనిపించేలా వున్న నగ్నసత్యాన్ని బయటపెట్టి వాపోవసాగాడు రత్నకుమార్.

'రతన్! నీ పొగడ్తలతో అమాంతం నన్ను శాకెట్‌లో ఎక్కించేలావున్నావు. ఉద్యోగం కావాలి గాని నాకేం రా... చదువూ_ఉన్నవన్నీ జీర్ణించుకుని భ్రష్ట

డిలా విసర్జించిందీ ఇంజనీరింగ్ డిగ్రీ, తండ్రా...రోగిష్టి వాడయ్యాడు. వుద్యోగాలా...వాటి మాటే ఎత్తకూడదూ...ఇదంతా యీ రోజుల్లో మామూలే కదరా. నీ సంగతి అప్పట్నుంచీ ఎలాగుంది మన కుటుంబం-విశేషాలు ఏమి లేవా?' అన్నాడు వ్యధాపూరిత కంఠంతో, 'స్నేహితుణ్ణి ఎలా ఆదరించాలో అర్థం కాక', మరో వైపుకు దారితీసాడు రత్నకుమార్ ఆత్మీయునితో జ్ఞానకుమార్‌ను చూచి - వెక్కిరిస్తున్నట్లుగా ముడుచుకున్నాయి. పార్కులోని ప్రొద్దు తిరుగుడు పువ్వులు 'నీవంటి అసమరులు దేశంలో ప్రబలి పోబట్టే మాగతి యిలాగయ్యింది' అన్నట్లు అంధకారంతో తేజోరహితంగా వుంది విద్యుద్దీపాలతో పార్కు.

'విషాదంలో మునిగిపోయిన నేను, మరొకరిని పూర్వ విషయాలను గురించి ప్రస్తావించి వారిని విచారసాగరంలో ముంచుట భావ్యంకాదని యోచించి-' నాకెక్కడైన ఉద్యోగం కనీసం కాష్యూల్ లేబర్ అయినా దొరికితే బాగుండునురా! నీ వేమైన ఇప్పించగలవా' అర్థిగా అన్నాడు.

'చింతించకు బ్రదర్! ఐయమ్ హియర్. వైడూయూ ఫియర్! నిన్ను రేపట్నుంచి 'మేట్' గా చెప్తాను' అన్న అభయంతో మిత్రునికి ధైర్యాన్నొసంగి, వాగ్దానాన్ని బలపరుస్తూ హోటల్ 'విజయ్' లోనికి భోజనాల కుపక్రమించాడు రత్నకుమార్ మిత్రుని తోపాటు. ఆ సీతో వున్నతమై, కాలేజి ఆకర్షణలకు లోనుకాకుండా, ఫస్ట్‌క్లాస్‌లో పాసై ఇంజనీరింగ్ గ్రాడ్యూయేట్ యైన నా 'జానీ' నైతికంగా క్రుంగినందుకు విచారిస్తూ ఆరాటలతో భోజనంనుండి లేచాడు రత్నకుమార్. ఈరోజు నేను ఉద్యోగరీత్యా క్యాంప్ రావటం నీ దర్శన భాగ్యం నాకు లభించటం ఆనందాన్ని వ్యక్తి పరచాడు రత్నకుమార్. జ్ఞానకుమార్ కళ్ళు మిల మిల లాడాయి మిత్రుని మాటలకు అన్న పానాదులు ముగిసిం తర్వాత 'డబుల్ రూమ్' లోనికి పోయి మౌనంగా చింతా చిత్తములైన వారై పడకల మీద సోలిపోయారు.

తెల తెల వారుతూండగా లేచి స్నానాదులు ముగించి బ్రేక్‌ఫాస్ట్ కావించి, రైల్వే పి: డబ్ల్యు. ఐ (పర్మనెంట్ వే ఇనస్పెక్టర్) ఆఫీసు కడకు బయల్దేరారు జ్ఞానరత్నాలు. పి. డబ్ల్యు. ఐ. శివస్వామి మస్తరు తీసుకుంటున్నారు. మస్తరు పక్కన కాష్యూల్ లేబర్ చీట్లు, పాకల్లు, టాంగులు, ఎఱ జెండాలు పట్టుకుని 'రైలు ట్రాక్' మీదకు నడుస్తున్నారు.

'గుడ్ మార్నింగ్ సార్' అంటూన్న రత్నకుమార్‌ను చూడగానే 'గృహా మెల్లా సౌఖ్యమా! అంగ ఎల్లా నల్లాయిక్క-యిల్లెయా, రొంబ కష్టమా? ఎప్పా నీవరె' ప్రశ్నించాడు శివస్వామి. ప్రతి సలాము చేసి వచ్చీరాని తెలుగు-తమిళ భాషలలో.

అన్నిటికి తలవూపి, 'నిన్న వచ్చాను సార్ మీతో చాల అవసరముంది సార్! ఎలాగైనా మీరు హెల్ప్ చేయాలి' కన్విన్స్ చేసుకో యత్నించాడు రతన్.

'ఎన్నబ్బా! నీ సొల్లదు! ఐ విల్ డు స్టయిన్లీ' ఆదరంగా భుజం తట్టుతూ అన్నాడు శివస్వామి. ఇతడు నా ప్రాణస్నేహితుడు, జ్ఞానకుమార్ బి. ఇ. ఫస్ట్‌క్లాస్. డిగ్రీతో ఏం సంబంధం లేదు-ఆర్థికంగా చాల అవసపడుతున్నాడు. మీరు 'మేట్' జాబ్ ఇప్పించండి సార్!' పరిచయం చేస్తూ వచ్చిన కార్యాన్ని విశదీకరించాడు. 'ఇంజనీర్-కాసూ్యల్ లేబర్ (కూలీ) పని చేయాల'ని చమర్చాడు రత్నకుమార్.

పూర్వాభిమానంతో రత్నకుమార్ మాటకు కాదన లేక మేట్‌గా 250 పైసల రోజు కూలి వేతన షరతులో యల్ టి. ఐ (లెఫ్ట్ హేండ్ తంబ్ ఇంప్రషన్) తీసుకునే 'డ్యూటి' లోనికి తీసుకున్నారు శివస్వామిగారు.

'ఎన్నబ్బా! ఎప్పోనీ పోరుంగో' హౌ మెనీ డేస్ యూబి హియర్' అపరిమితానందంతో పరామర్శించారు. శివస్వామిగారు అరవ-ఆంగ్ల భాషలలో 'నైట్ కుపోవాలి' అనే పత్యుత్తరంతో యీ రోజుకి మీ ఫ్రెండ్‌ని తోడ్కొని పోబ్బా 'అంటూ జ్ఞానరత్నకుమార్‌లను సత్కరించారు శివస్వామి గారు. ధన్యవాదాలు చెప్పి దోస్తీలు 'ఎమ్యూజ్‌మెంట్ పార్కు'వైపు దారితీశారు. రత్నకుమార్ ముఖం 'మిత్రుని డ్యూటీని అతని డిగ్రీని తలచుకుంటూ' వారిపోయింది.' ఇది యైనా ప్రాప్తించి, బ్రతుకు తెరువు చూపించింది. పస్తులుండైనా చేసుకోగలను అన్నట్లుగా కనిపించి జ్ఞానకుమార్ మోము.

రత్నం! జీవితాంతం నీకు ఋణపడి వుంట్రానా! నీ ఋణం ఎలా 'తీర్చగలనో' సంభాషణా ఆరంభించాడు జ్ఞానకుమార్.

'నీవు చేసిన మేలును జన్మ జన్మలక్కూడ మరువలేనురా. నీకే రెట్టింపు బాకీ వున్నాన్రా.' 'అవన్నీ ఎందుకు లేరా భాయ్-నీ వుద్యోగం భార్యాపిల్లల సంగతి చెప్పవోయ్' వేదించసాగాడు జ్ఞానకుమార్ మిత్రుని సంభాషణ ఆపుతూ.

నిన్న 'మూడ్' బాగోలేదని చెప్పలేదురా! జానీ-నిజంగా నీకంటే నా కాప్తులు, ఆత్మీయు లెవన్నార్రా?-నీతో చెప్పా చేయకుండా (విషయాన్ని వివరిస్తే నీవు చింతిస్తావని) బ్రతుకు బాటకై వెళ్లిపోయాను. క్షమిం

చవూ! ప్లీజ్ ఎక్స్‌క్యూజ్ మి అన్న యాచనతో ఆగి మిత్రుని ముఖారవిందాన్ని చూచి ఆరంభించాడు రత్నకుమార్_

అడ్వాన్స్ యివ్వనవసరం లేకుండా నగరం వెలుపల వూరికుడిశెలో చేరాం నేను రోజీ. చదువు డిగ్రీటి మొదలగు అహంకారాలన్నిటిని వదిలిపెట్టి ఆదర్శప్రేమకు నిదర్శనగా నాతో ఏకీభవించింది సతీ రోజాలత.

'ఏమండీ! బారిష్టర్ అయిన గాంధీగారు మరుగుదొడ్లు కడిగారు. మనకొచ్చిందా?_నేను తోడ్తొస్తాను' అని నన్ను ఉత్తేజపరిచింది రోజాలత.

"అదికాదు రోజీ!" బాధను వ్యక్తం చేయలేక, అంచాలు తీసుకోకుండా అభ్యుదయ గాంధిలా శోభిల్లుతున్న పి. డబ్ల్యు. ఐ. శివస్వామి దగ్గర క్యాజ్యువల్ లేబరర్‌గా చేరాను. నామోషియని క్వాలిఫికేషన్ ఏమాత్రం ఎరుకపర్చలేదు.

యాక్సిడెంట్స్‌కు గురిఅవుతూ, సుకుమారంగా వుండి యిలాంటి కష్టంపనులు చేయుటవలన తగిలిన దెబ్బలతో ఒళ్ళంతా హూనం చేసుకుని ఇంటికి చేరిన నాకు సపర్యలు చేస్తూ, పోలీస్ బేండేజ్‌లు లేక ప్రేళ్లతో నరాలదగ్గర కట్టి ఆరోగ్యమును కాపాడుతూ అండగా నిలిచింది రోజీ. అప్పుడప్పుడు కాలేజి రోజులు గుర్తుకొచ్చి రోజీని చూస్తూ వ్యాకులపడిన కాయకష్టంచేయుట వలన సుఖంగానే నిద్రపోయేవాడిని. రాజా ఉదయమే అన్నం మూట కట్టుకొని గ్యాంగ్ పనికి పోయి, నెలంతా రెక్కలు ముక్కలు చేసుకుని కష్టించితే 71. 10 రూపాయలు చేతికందేవి. ఆరోజే జీతాల పండుగ. మాంచి కూరలతో పుష్ఠిగా భోంచేసి మిగతా దినాలు, పస్తులతో అతికష్టంగా గడుస్తుండేవి.

"ఎంతకాలం యిలా జీవిస్తామండి? నేనుకూడా ఆ పనిలో కొస్తాను. అందువలన మన సంసారాన్ని కొంతవరకు ఆదుకోగలను." నడుం కట్టుకొని ముందుకొచ్చి అనేది రోజాలత. వేకెన్సీలు లేని ఆ పి. డబ్ల్యు. ఐ. సెక్షన్‌లో ఎంతవారించిన నచ్చచెప్పేది రోజీ.

"కుసుమాంగనలను పాషాణాల పనికి పంపించేటంతటి అసమర్ధుడను అవివేకణ్ణికాను రోజీ" విలపిస్తూ కార్చే నా కన్నీరే ఆమెను వెనుకకు మరలించేది.

రెండు వసంతాలు అదృశ్యమయ్యాయి. ప్రేమించుకున్న చదువరులం కాబట్టి, అధికంగా వెనుకబడిన సంసారయాత్ర నందనవనంలా విరజిల్లుతూ సుఖప్రదంగా సాగుతూంది. పి. డబ్ల్యు. ఇనస్పెక్టరు ఆఫీస్ క్లార్క్ సెలవుపెట్టుటతో 'పెండింగ్ లెటర్సు' వ్రాయుటకు 'గ్యాంగ్'లో పనిచేస్తున్నవారందరిని అడిగారు. నేను ముందుకొచ్చాను. లెటర్ వ్రాసే రీతి 'టెక్నికల్ స్టాండర్డు' ని చూచి అపరిమితానంద పరవశుడై "ఏం? చదివావు" ప్రశ్నించాడు నన్ను.

"సెకండియర్ బి. ఇ. డిస్కంటిన్యూడ్"

"యీ విషయం మొదలే ఎందుకు చెప్పలేదబ్బా! హోర్టు లేని మౌన వనుకున్నావా?" బాధను వ్యక్తం చేస్తూ అఫీసుక్లార్కుగా డిసిగ్నేషన్ ఇచ్చారు శివస్వామిగారు. (ముందే యిలా చెప్పితే చదువుకున్న వాళ్ళకు ఉద్యోగం లేదిక్కడ మాకు కావలసినది కష్టం. కని కాళీలు లేవు అంటారు)

రోజీ! యీరోజు నాకు మంచిదిజరిగింది. చెప్పుకో సతీమణి గులాబి చెక్కిళ్ళను నొక్కుతూ అడిగాను.

"చెప్పితే ఏమిటిస్తారు"

"ఇదీ" అంటూ దొండపండు లాగున్న ఆమె ఎఱ్ఱని పెదవుల్ని చుంభించాను.

"ఉండండి! వేళాపాళలేదా దేనికైనా?......
అసలేమైంది?" అడిగింది రోజాలత ఆతృతతో.

"ఆఫీస్ క్లార్కుగా ప్రమోషన్ వొచ్చింది. జీతం మాత్రం అంతే."

"అదే పదివేలు. కష్టం తప్పుతుంది. మీ ఆరోగ్యం బాగుంటుం"దని ఆనంద భాష్పాలు రాల్చించి రోజీ.

యింటి నాగరికత కొంచెం కొంచెం మార్పుచెందసాగింది, రోజీ అష్టమాసాలు గర్భిణి స్త్రీ. కేంద్ర ప్రభుత్వం జారీచేసిన 'రూల్' ను బట్టి గ్యాంగ్ పనివారిలో కొందరికి పర్మనెంట్ ఆర్డర్సు వచ్చాయి. 'మెడికల్ ఇంటర్వ్యూ' పాసయిన తరువాత క్వాలిఫికేషన్ బట్టి 'స్టోర్స్ ఇన్-ఛార్జి'గా నన్ను పోస్ట్ చేశారు. నేను డ్యూటీలో చేరిన మరుక్షణము రోజీ మగశిశువునుకన్నది. "మీ మిత్రుడు జ్ఞానకుమార్ కీ విషయం తెలియజేయండి అంది రోజీ. కాని క్రొత్తగా నిర్వహించవలసిన డ్యూటీ బాధ్యతలవలన నిన్నుకలుసుకునే అవకాశం చిక్కలేదు. నీ జ్ఞాపకార్థం మాబాబుకు 'జ్ఞానవిజయ్'అని నామకరణం చేసి ఆత్యానందపరవశుల మయ్యాం. అప్పుడప్పుడు మన మిత్రులు వార్తేరు ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసులో తటస్థపడేవారు, నీవు మాత్రం కానరాలేదు ఇంతవరకు చదివితే నాపని కూడా అంతే అయ్యేది. ఆత్మవంచన చేసుకోక నిస్వార్థమైన ప్రేమే నన్ను రోజాలతను ఏకం చేసి మా జీవన రథానికి పూలబాటను వేసింది. ఇప్పుడు నేను నెలకు 350 రూపాయలు 'డ్రా' చేస్తున్నాను. చీకూ-చింతా లేకుండా ప్రేమ మహిమచే సంసార సాగరాన్ని సప్తసముద్రాల్ని యీదిన 'మిహిర్ సేన్' లా ఒడుదుడుకులు లేకుండా యీదగల్గుతున్నాము నేను యిప్పుడు.

# సూక్తులు

* రచన: 'ప్రవీణ్ సుశ్రీ' *

సత్యవంతులకు ఒకే ఒక నాలుక వుంటుంది అబద్ధకులకు అర డజనుకుపైగా వుంటాయి.

* * * *

జరిగిపోయినదాన్ని గురించి పదే పదేసార్లుగ కొన్ని గంటల తరబడి ఆలోచించి విచారించేకన్నా ఇక ముందు జరుగబోయేదాన్ని గురించి ఒక్క సెకండు ఆలోచించడం చాలా మంచిది.

* * * *

ఆశ అనేది ప్రతి మానవునికీ తప్పక వుండాలి! అదే లేకుంటే నీ వింకా ఎందుకు జీవిస్తున్నట్లు? కానీ దానికి కొంత "అంతము" అంటూ వుండాలి! ... అలా వున్న దాన్నే "ఆశ" అంటారు. అదే అధికంగా వుంటే "పేరాశ" అంటారు, ... దానివల్ల "నిరాశే" మిగుల్తుంది.

* * * *

మానవ జీవితం మల్లెపువ్వు వంటిది. సుగంధ మధుర పరిమళాన్ని వెదజల్లే! మల్లెలు సైతం ఒక్కప్పుడు వాడి నలిగి రాలిపోవలసిందే! మానవ జీవితమూ అంతే! ఒకప్పుడు గౌరవంగా బ్రతికినవారూ! ఒక్కొక్కప్పుడు కష్టాల్లో నలిగి రాలిపోవలసిందే... మల్లెలూ రాలిపోవలసిందే! మానవులూ రాలిపోవల్సిందే! తప్పదు!

* * * *

స్త్రీ అరవిచ్చిన గులాభి పుష్పంవంటిది...అది సుమధుర పరిమళాలను వెదజల్లుతూ అందర్నీ తనవేపు ఆకర్షించుకుంటుంది ... అని ఆకర్షించి ... ఆహ్వానించింది గదా అని ఆనందంగా ఆశ్లేషించుకుంటే...దాన్నంటి పెట్టుకునివుండే కంటకము గుచ్చుకుంటుంది ...నిర్దయగా. మరి స్త్రీగూడా అంతే!...

* * * *

భగవంతుడు లేడని ఎపుడూ నీ వనుకోవద్దు! ఎవరితోనూ, మూర్ఖంగా ఆమాయకంగా గానీ అనవద్దు! ... ప్రకృతి సృష్టిమాట అటుంచి ముందు నీ సృష్టిని గురించి ఒక్కసారి ఆలోచిస్తే! ... నిజం! నీవు తప్పక తెలుసుకోగలవు!

* * * *

నాకేమీ లేదంటూ! నీరసంగా!...నిరాశతో విచారించేకన్నా "నాకంతావుంది" "నాకేమి కొదువ? దేవుడువుండగ?" అంటూ ఆనందంగా వుండండి! ఎలా వుంటుందో మీకే తెలుస్తుంది!...

♦ ♦ ♦ ♦

ఒంటరిగా నీ వెప్పుడూ వుండవద్దు...ఆ ఒంటరి జీవితం! అదే! 'ఆసింగిల్ లైఫ్'.. అది ఓ! "జంగ్లీ లైఫ్" నిజం!

♦ ♦ ♦ ♦

స్త్రీ జీవితం అరవిచ్చిన ఓ! ప్రసూనంలాంటిది. మధుర తేనెలు జాలు వారుతూంటే! పురుషుని జీవితం 'ఝుమ్' అని రొదజేస్తూ! ...ఎల్లప్పుడూ ఆ ప్రసూనం నుండి జాలువారే తేనెను జుఱుకుందామని ఆత్రులు చాచుతూ దానిచుట్టూ తాపరి భ్రమించే తుమ్మెదలాంటిది. ... కడకు తుమ్మెద సమయుంజూసి ఆ ప్రసూనాంగీకారంమీదే

---

రాజమహేంద్రవరంలో వుంటున్నాను. అక్కడనన్ను ట్రాన్స్‌ఫర్ చేశారు, మెటీరియల్స్ అయిపోవుటచే క్యాంప్ మీద హెడ్ స్టోర్స్ కొచ్చాను, ఆనాడు విద్యుత తళుకొగ్గకుండా టెన్నిస్ స్టార్ రోజాలతపై గల నిర్మలమైన ప్రేమే జీవనదారియై నా బ్రతుక్కు వెన్నెలబాట నిచ్చింది. ఇక శెలవా మరి.